Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
epaper.telanganaveena.com సోమవారం 28 ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 214 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## బీఆర్ఎస్ బిడ్డలు అని
# గర్వంగా చెబుతున్నా



ఆనాడైనా.. ఈనాడైనా.. ఏనాడైనా తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్

ఆనాడైనా, ఈనాడైనా, ఏనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు వచ్చిన అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. 'తెలంగాణ ఉద్యమ సమయంలో ఆ నాటి కాంగ్రెస్, టీడీపీలో ఉన్న నాయకులు పదవుల కోసం పెదవులు మూశారు తప్పా.. ఏనాడు నోరెతెరిచి కొట్లాడలేదు. గులాబీ జెండా ఎగిరే వరకు కనీసం తెలంగాణ సోయిని కూడా ప్రదర్శించలేకపోయారు. తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులు త్యాగం చేసినవారు బీఆర్ఎస్ బిడ్డలు అని గర్వంగా చెబుతున్నా. కానీ, పదవుల కోసం తెలంగాణను ఆగం చేసినవారు ఆనాడు ఉన్న కాంగ్రెస్ నాయకులు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి.. ఎంత ఘోరమంటే.. హైదరాబాద్ నడిబొడ్డున ఉండే మన శాసనసభలో తెలంగాణ పదాన్నే నిషేధించాడు. తెలంగాణ అనవద్దని స్పీకర్ ద్వారా రూలింగ్ ఇప్పించాడు. ఇదే జిల్లాకు చెందిన ప్రయణ్ భాస్కర్ ఆ రోజు ఎమ్మెల్యే శాసనసభలో తెలంగాణ అంటే.. అది నేరమైనట్లుగా పరిగణించి తెలంగాణ పదాన్నే నిషేధించే ప్రయత్నించారు. మీ అందరికీ చరిత్ర తెలుసు'నన్నారు.

### తెలంగాణ బిడ్డలను పిట్టల్లా కాల్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

'ఆనాడైనా, ఏనాడైనా.. ఈనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ హైదరాబాద్ స్టేట్ పేరుతో ఉన్ననాడు.. ప్రజలు వద్దంటే కూడా బలవంతంగా తెలంగాణను ఆంధ్రాతో కలిపిన వారే కాంగ్రెస్ పార్టీ, జవహర్‌లాల్ నెహ్రూ. 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే.. 400 మంది తెలంగాణ బిడ్డలను పిట్టల్లా కాల్చి చంపింది ఇందిరా గాంధీ ప్రభుత్వం. ఆనాడు ఉన్నటువంటి కాంగ్రెస్ పరిపాలన. 2001 నుంచి విజృంభిస్తే.. నంగనాచిలాగా ఇదే కాంగ్రెస్ వచ్చి.. మన బలాన్ని, మన ఊపును చూసి పొత్తుపెట్టుకొని తెలంగాణ ఇస్తమని నమ్మబలికి మీరు చూశారు. మళ్లీ ఎగొట్టే ప్రయత్నం చేశారు. 14 సంవత్సరాలు ఏడిపించారు. అది మీ అందరికీ తెలుసు. వాళ్లు ఎట్లెట్ల చేస్తుంటే.. వారి మోసాన్ని కప్పేయడానికి నేను.. జయశంకర్ సార్‌తో కలిసి పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు కాంగ్రెస్ గొంతుపట్టుకుంటే.. అప్పుడు దిగివచ్చి తెలంగాణ కోసం ప్రకటన చేసిన విషయం మీకు తెలుసు. మళ్లీ ప్రకటన వెనక్కి తీసుకొని.. మళ్లీ వెనక్కి వెళ్లారు. ఆ తర్వాత సకల జనుల సమ్మె కావొచ్చు. సాగర హారాలు కావొచ్చు. వంటావార్పులు కావొచ్చు.. అనేక రూపాల్లో విజృంభించి భీకరమైన పోరాటం చేశాం' అంటూ గుర్తు చేశారు.

### తెలంగాణ అంటే ఎగతాళి చేబడ్డ ప్రాంతం..

'మూడేళ్ల తర్వాత రాజకీయ అవసరం ఏర్పడి ఆనాడు మళ్లీ తెలంగాణ ఇస్తామని ప్రకటించారు. వారికి ఇష్టం లేకపోయిన తెలంగాణ సృష్టించిన సుడిగాడుపులు తట్టుకలేమని తెలంగాణ ఇచ్చిన విషయం మీకు తెలుసు. తదనంతరం. ప్రజలు మనకు అధికారం ఇచ్చారు. మనం అధికారం అనుభవించేందుకు తీసుకోలేదు. బాధ్యతగా తీసుకున్నాం. రాష్ట్రాన్ని మన చేతులో పెడితే ఎక్కడున్న తెలంగాణను ఎక్కడికి తీసుకొని పోయాం. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎక్కడున్న తెలంగాణ ఎక్కడికి పోయింది. ఎన్ని రంగాల్లో ఎన్ని అవార్డులు వచ్చాయి. ఎన్ని అద్భుతమైన పనులు చేసి చూపించాం. తెలంగాణ అంటే ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతం. ఎగతాళి చేబడ్డ ప్రాంతం. పలికిమాలిన ప్రాంతం అని పేరుపెట్టబడిన ప్రాంతం. కానీ, ఎన్నిరంగాలు తలసరి ఆదాయాన్ని బ్రహ్మాండంగా పెంచాం. రూ.90వేలు ఉన్న తలసరి ఆదాయాన్ని రూ.3.50లక్షలకు పెంచుకున్నాం. జీఎస్‌డీపీని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లాం. తెలంగాణలో బ్రహ్మాండంగా పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకున్నాం' అని వెల్లడించారు.



# సర్జికల్ స్ట్రైక్స్ వద్దు..
## పీవోకేను స్వాధీనం చేసుకోండి: అభిషేక్ బెనర్జీ

కోల్‌కతా:తెలంగాణ వీణ

పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ, సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక ఎలాంటి సర్జికల్ స్ట్రైక్స్ వద్దని అన్నారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. 26 మందిని బలిగొన్న పహల్గామ్ ఉగ్రదాడిపై అభిషేక్ బెనర్జీ ఆదివారం స్పందించారు. 'పాకిస్థాన్‌కు మరిన్ని సర్జికల్ స్ట్రైక్స్ లేదా సింబాలిక్ బెదిరింపులకు సమయం కాదు. వారు అర్థం చేసుకునే భాషలో వారికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఇది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను తిరిగి పొందే సమయం వచ్చింది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.కాగా, గత కొన్ని రోజులుగా ప్రధాన మీడియా తీరు, కేంద్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న వారి ప్రవర్తనను తాను నిశితంగా గమనిస్తున్నానని అభిషేక్ బెనర్జీ తెలిపారు. 'పహల్గామ్ ఉగ్రదాడికి దారితీసిన లోపాలను లోతుగా పరిశోధించే బదులు, ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి ప్రయోజనం చేకూర్చే కథనాలను ముందుకు తీసుకురావడంపై ఎక్కువగా దృష్టి సారించారు. ఇలాంటి చిల్లర రాజకీయాల నుంచి మనం ఎదగాలి. ఈ సమస్యను ఒక్కసారిగా నిర్ణయాత్మకంగా ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది' అని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

### సాదాసీదాగా
### పోప్ ఫ్రాన్సిస్
# అంత్యక్రియలు
## ద్రౌపదీ ముర్ము, ట్రంప్ సహా 2 లక్షల మంది హాజరు

వాటికన్, ఏప్రిల్ 26:తెలంగాణ వీణ

పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు శనివారం వాటికన్ సిటీలో సాదాసీదాగా ముగిశాయి. చెక్కతో చేసిన శవపేటికలో ఉంచిన పోప్ భౌతిక కాయాన్ని ఖైదీలు, వలసదారులు ఖననం చేశారు. అత్యంత సీనియర్ కార్డినల్స్ సమక్షంలో సెయింట్ మేరీ బాసిల్లికా చర్చి ఆవరణలో పోప్‌ను ఖననం చేసినట్టు వాటికన్ వర్గాలు తెలిపాయి.అంత్యక్రియలకు ముందు పోప్ దేహంపై తెల్లటి వస్త్రాన్ని, నాణేలు ఉన్న సంచిని, ఆయన పోప్‌గా ఉన్నప్పటి రికార్డ్ (రోజిటో)ను శవపేటిక లోపల పెట్టారు. పోప్ అంతిమ సంస్కారాల్లో పలువురు ప్రపంచ దేశాధినేతలు సహా రెండు లక్షల మంది ప్రజలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పోప్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.



3



### రక్షణమంత్రితో సీడీఎస్ కీలక సమావేశం..
# పహల్గాం ఉగ్రదాడిపై చర్చ..!

భారత్-పాకిస్థాన్ దేశాల సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భద్రతాదళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తుత పరిస్థితుల గురించి వారు ప్రధానంగా చర్చించినట్లు సమాచారం.మరోవైపు బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌధరి కూడా నార్త్ బ్లాక్‌కు చేరుకున్నారు. సరిహద్దులో పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ ఈ వరుస భేటీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇదిలావుంటే పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. వీటిని జీర్ణించుకోలేని పాకిస్థాన్ నేతలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు.ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పాకిస్థాన్ సైన్యం.. నియంత్రణ రేఖ (%ాశీజ%) వెంట దాడులకు పాల్పడుతోంది. వీటిని భారత సైన్యం దీటుగా తిప్పికొడుతోంది. ఇలా సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీకి, సైన్యానికి ఇచ్చిన సెలవులను రద్దు చేశారు. వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు జారీచేశారు. జమ్ముకశ్మీర్‌లో సైన్యాన్ని భారీగా మోహరించారు.



ఉగ్రదాడి తర్వాత పహల్గామ్‌లో మళ్లీ సందడి..

2లో

# పెరిగిన పర్యాటకుల తాకిడి

Title Code : 12280
Email : telanganaveenaofficial@gmail.com
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## బీఆర్ఎస్ రజతోత్సవం.. తెలంగాణకు గర్వకారణం

బీఆర్ఎస్ రజతోత్సవం ఒక పార్టీ 25 ఏండ్ల ప్రస్థానం మాత్రమే కాదు. ఇదొక ఉద్యమ స్వప్నం.. ఒక రాష్ట్ర ఆకాంక్ష, లక్షలాది ప్రజల కలల ఫలితం. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలను తెంచేందుకు బీఆర్ఎస్ చేసిన పోరు, ఉద్యమ రథసారథి కేసీఆర్ పోరాటపటిమ, తెలంగాణ కోసం ఆయన ప్రదర్శించిన తెగువ, తెలంగాణ సాధన, ఆ తర్వాత స్వరాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింపజేసిన తీరు, ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పు తదితర అంశాల గురించి ఈ చరిత్రాత్మక సందర్భంలో విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.తెలంగాణ ఏర్పాటును కలలో కూడా ఊహించలేని పరిస్థితుల్లో 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించారు. స్వరాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసేందుకు కేసీఆర్ కఠోర దీక్ష చేశారు. పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో పోరాటాలు చేశారు. ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్నారు. ఆటుపోట్లు ఎదురైనా ఉద్యమ కెరటమై ఎగిసెగిసి మీదికి దూకారే తప్ప, వెనకడుగు వేయలేదు. కేసీఆర్ దీక్షాదక్షతలు, విద్యార్థుల ఆత్మబలిదానాలు కలగలిసి 2014లో మూడున్నర కోట్ల మంది కలలను నిజం చేశారు. తెలంగాణ అవనిపై గులాబీ జెండా ఎగరడం బీఆర్ఎస్, కేసీఆర్ గెలుపు మాత్రమే కాదు, ప్రతి తెలంగాణ బిడ్డ గెలుపు.తెలంగాణ సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమించింది. ప్రగతికి పట్టం కట్టింది. రైతుబంధు, రైతుబీమా, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మిషన్ భగీరథ లాంటి అనేక బృహత్తర పథకాలకు కేసీఆర్ అంకురార్పణ చేశారు. కేటీఆర్ కృషితో హైదరాబాద్ ప్రపంచ స్థాయి ఐటీ హబ్‌గా మారింది. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది.తెలంగాణ అభివృద్ధి పథంలో నడవడంలో కేటీఆర్ పాత్ర కీలకం. ఆధునిక ఆలోచనలు, ప్రజలతో నేరుగా మమేకమవడం, ప్రజా సమస్యలను పరిష్కారం చూపడంలో పరిణతి, విశాల దృక్పథం.. అన్ని కలగలిసిన సరికొత్త రాజకీయాలకు కేటీఆర్ నాంది పలికారు. హైదరాబాద్ సహా తెలంగాణవ్యాప్తంగా మౌలిక వసతులను కల్పించి, టీఎస్ ఐపాస్ లాంటి వినూత్నమైన విధానాలను తీసుకొచ్చి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించారు. ఐటీ రంగంలో భారీగా పెట్టుబడులు తీసుకొచ్చి, హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కమిట్‌మెంట్, తెలంగాణపై ఆయనకున్న అమితమైన ప్రేమ ఇందుకు ప్రేరణనిచ్చాయి.బీఆర్ఎస్ సౌతాఫ్రికా విభాగం తరఫున తెలంగాణ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దక్కడం నా అదృష్టం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే నాకు ఈ అవకాశం దక్కేది కాదు. ఇది పార్టీ పదవి కాదు, నన్ను నమ్మి కేసీఆర్, కేటీఆర్ నాకు అప్పగించిన బాధ్యత. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడంతో నాకు సౌతాఫ్రికాలో ఎంతో గుర్తింపు వచ్చింది. చాలామంది ప్రముఖులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఇదంతా కేసీఆర్ దయవల్లనే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన పార్టీకి, ముఖ్యంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఈ రజతోత్సవ సభ ద్వారా గతం పట్ల గర్వంతో పాటు భవిష్యత్తుపై దృఢమైన నమ్మకంతో బీఆర్ఎస్ శ్రేణులు ముందుకుసాగాలి. ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టి, కాంగ్రెస్ పాలనలో అగాథంలోకి పడిపోయిన తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెడుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో మనమంతా మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

జై తెలంగాణ! జైజై బీఆర్ఎస్!!

## రజతోత్సవ సభకు వెళ్ళిన బిఆర్ఎస్ శ్రేణులు

తెలంగాణ వీణమల్లాపూర్ ఎప్రిల్ 27

మండలంలోని పలు గ్రామాల నుండి ఎల్కతుర్తి లో నిర్వహించి బిఆర్ ఎస్ రజతోత్సవ సభకు నాయకులు బయలుదేరి వెళ్ళారు. మొగిలిపేట నుండి వెళ్ళినవారిలో గ్రామశాఖ అధ్యక్షులు జెల్ల ప్రసాద్, బి ఆర్ ఏస్ సీనియర్ నాయకులు మిట్టపెల్లి మోహన్ రెడ్డి , దండవేని వెంకటరెడ్డి, మోకు ప్రవీన్ రెడ్డి, ఎలాల జీవన్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగరాజు, ఓస రాజరెడ్డి, దూలూరి సుధాకర్ రెడ్డి, గడికొప్పుల దేవేంధర్ , దూలూరి ప్రభాకర్ రెడ్డి, ఎదులాపురం రాజరెడ్డి, వంగరాజేష్ , మద్దూరి ప్రశాంత్ తదిరులున్నారు.



## ఇస్నాపూర్ నుండి" ఛలో వరంగల్"

### - మాజీ జెడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ వీణ / పాటన్ చెరు:

బీఆర్ ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరిన పటాన్ చెరు బీఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు,పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్,పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మరియు ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి "ఛలో వరంగల్" బిఆర్ ఎస్ రజతోత్సవ సభకు సిద్దమయిన నాయకులు కార్యకర్తల వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.



మొదటిపేజీ తరువాయి

## ఉగ్రదాడి తర్వాత పహల్గామ్‌లో మళ్లీ సందడి..

### పెరిగిన పర్యాటకుల తాకిడి

శ్రీనగర్:

ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది మరణించిన జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో తిరిగి సందడి నెలకొన్నది. ఉగ్రదాడి జరిగిన ఐదు రోజుల తర్వాత పర్యాటకుల తాకిడి పెరిగింది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్గామ్ బాటపట్టారు. (%శీబతీఅర౦ =వీబతీఅ%) ఆదివారం విదేశీయులతోపాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన టూరిస్టులతో 'లిటిల్ స్విట్జర్లాండ్'గా పేరొందిన ఈ ప్రాంతం కళకళలాడింది. అయితే ఉగ్రదాడి జరిగిన బైసరన్ గడ్డి మైదానం ప్రాంతాన్ని మూసివేశారు.

కాగా, ఉగ్రదాడి తర్వాత పహల్గామ్‌ను సందర్శించిన టూరిస్టుల్లో ఎలాంటి భయం కనిపించలేదు. ఉగ్రదాడుల వంటివి ఎక్కడైనా జరిగే అవకాశం ఉందని కొందరు తెలిపారు. 'ఆ సంఘటన ముగిసిపోయిందని మేం భావిస్తున్నాం. అందుకే ఇక్కడకు రావాలని నిర్ణయించాం' అని చెప్పారు. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ గ్రూప్ మద్దతు ఉన్నందున తాము భయపడటం లేదని మహారాష్ట్రకు చెందిన ఒక బృందం తెలిపింది. 'మనం భయపడాల్సిన పనిలేదు. ఏం జరుగాలో అది జరుగుతుంది' అని ఆ గ్రూప్‌లోని ఒకరు అన్నారు.

మరోవైపు సుందర కశ్మీర్‌ను తాను పదోసారి సందర్శిస్తున్నట్లు క్రొయేషియాకు చెందిన టూరిస్ట్ తెలిపాడు. ప్రతిసారీ చాలా అద్భుతంగా కనిపిస్తుందని చెప్పాడు. 'నేను పూర్తిగా సురక్షితంగా ఉన్నాను. ఇక్కడ ఏ సమస్య లేదు. ప్రతిచోటా ప్రజలు పలుకరిస్తున్నారు. ఎవరిలో ఎలాంటి భయం లేదు' అని అన్నాడు. 'మీరు భయపడితే ఇంట్లోనే ఉండవచ్చు. కానీ అక్కడ కూడా అది జరగవచ్చు. ఇది (ఉగ్రదాడి) ఐరోపాలోనూ జరుగుతుంది. ఇది ప్రతిచోటా జరుగుతుంది. ప్రపంచంలో ఎక్కడా కూడా పూర్తిగా సురక్షితమైన ప్రదేశం లేదు' అని మరో విదేశీ టూరిస్ట్ పేర్కొన్నాడు.

## ఛలో వరంగల్

**వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కు బయలుదేరిన హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, హుజూర్ నగర్ నియోజకవర్గం సోషల్ మీడియా వారియర్స్**

హుజూర్ నగర్:తెలంగాణ వీణ

ఆదివారం నాడు వరంగల్, హనుమకొండ, ఎల్కతుర్తి వద్ద జరిగే భారత రాష్ట్ర సమితి పార్టీ 25 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవ భారీ బహిరంగ సభకు హుజూర్ నగర్ నుండి భారీ ఎత్తున బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమాన్ని హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు, పార్టీ నాయకులు, యువత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు

కరీంనగర్ తెలంగాణ వీణ

కరీంనగర్ లోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మాజీ మంత్రి ఎం. సత్యనారాయణ రావు వర్ధంతి కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ , మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి .




## బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో : చలో వరంగల్

తెలంగాణ వీణ / పాటన్ చెరు :

పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ లో భారీ బి ఆర్ స్ పార్టీ రాజతోత్సవ భాహిరంగ సభ లో భాగంగా ఆదివారం రోజు భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఎల్.ఐ.జీ కాలనీ బస్ స్టాప్ ప్రాంగణం లో బి ఆర్ స్ పార్టీ జండా ఆవిష్కరణ చేసిన అనంతరం పటాన్చెరు లోని మైత్రి గ్రౌండ్స్ కు చేరుకొని అక్కడ నుంచి చలో వరంగల్ భారీ బహిరంగ సభకు ర్యాలీగా బయలుదేరడం జరిగింది.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం వినేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని,నియోజకవర్గం నుంచి సుమారు 4000 మంది తరలించడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ 15 నెలల పాలనపై ప్రజలు విసుగు చెందారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలు మోసం చేశారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిలిచిపోవడంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ,పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## కాప్రాలో ఆగని అదనపు అంతస్తుల నిర్మాణాలు...

### సెలవు దినాలు చూసి నిర్మిస్తున్న వైనం..

### పట్టించుకొని అధికారులు ....

### యథేచ్ఛగా వెలుస్తున్న ఆక్రమ నిర్మాణాలు...

కాప్రా తెలంగాణ వీణ

సర్కిల్ పరిధిలో ఆదనపు అంతస్తుల నిర్మాణాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదనే విమర్శలున్నాయి. మున్సిపల్ పరిధిలో బంపర్ ఆఫర్ కొనసాగుతుందనే దోరణి కనిపిస్తోంది. స్టిల్ ప్లస్ టు అనుమతులు ఉంటే చాలు పెంట్ హౌస్, అదనపు అంతస్తుల నిర్మాణం చేసుకోవచ్చు. కాప్రా సర్కిల్ పరిధిలో ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతుంది. ఏ బిల్డింగ్ చూసినా స్టిల్ ప్లస్ టు అనుమతులు పొంది పెంట్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు. ఈ విషయం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా, చర్లపల్లి, ఏఎస్ రావునగర్, హెచ్బీకాలనీ, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇదే తంతు నడుస్తోంది. పద్మశాలి టౌన్ షిప్ , ఈసీనగర్, విద్యామారుతీనగర్ తో పాటు పలు కాలనీల్లో స్టీల్ ప్లస్ టు అనుమతులు తీసుకుని అదనంగా మరో అంతస్తు, పెంట్ హౌజ్ నిర్మాణాలు సాగిస్తున్నారు. ఇందుకు అధికారులు , మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటంలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎవరికి వారే అక్రమ నిర్మాణాలను చేపడుతుంటే, నియంత్రించే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలా ఎవరికి వారు పెంట్ హౌస్ ల ను నిర్మించుకుంటూ పోతే మున్సిపల్ కార్యాలయం, అధికారులేందుకు ? పలువురు ప్రశ్నిస్తున్నారు.




తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ,
లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు తరలి వెళ్లిన మెట్టుగూడ డివిజన్ బీఆర్ఎస్ శ్రేణులు

## జెండా ఆవిష్కరించి సభకు వెళ్లిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**తెలంగాణ వీణ, హైదరాబాద్ ఏప్రిల్ 27...**

బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ మంత్రి సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి. పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మెట్టుగూడలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వరంగల్ సభను విజయవంతం చేసేందుకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాసూరి సునిత, డివిజన్ అధ్యక్షులు ఏ.ఆర్ క్రిష్ణ, నగర సీనియర్ నాయకులు గండవేణి రాజేశ్ గౌడ్ పెద్దన్న, ఏ.ప్రకాశ్, శ్రీకాంత్, సరోజ, ఫోచమ్మ, యాదమ్మ, లడ్డుమామ, కలశికంక్రిష్ణ, వేణు , ఇంకా పెద్ద సంఖ్యలో యువకులు మహిళలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా పెద్దన్న రాజేశ్ గౌడ్ మాట్లాడుతూ%ొ% మేము ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ కోసం కేసీఆర్, కేటీఆర్ పద్మారావు గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం %ొ% గులాబీ సైనికులుగా%ొ% తెలంగాణ సేవకులుగా%ొ% బీఆర్ఎస్ జెండా ను మోస్తూ నే ఉంటామని అన్నారు. అనంతరం జై తెలంగాణ జై జై కేసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ బస్సుల్లో తరలి వెళ్లారు.





# ముదిరాజ్ సంఘం యొక్క నూతన ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారిగా అధ్యక్షుడిగా ఎన్నికైన తలారి లింగం

**తెలంగాణ వీణ/ చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ముదిరాజ్ యువజన సంఘం యొక్క నూతన ఎన్నికలు నిర్వహించారు, ఓటింగ్ ద్వారానే ముచ్చటగా మూడోసారి ముదిరాజ్ అధ్యక్షుడు తలారి లింగం గెలుపొందాడు అధ్యక్షుడు తలార్ లింగం మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి నన్ను మూడోసారిగా అధ్యక్షుడిగా గెలిపించినందుకు మీకు కష్ట సుఖాల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని, సంఘం ను డెవలప్మెంట్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు, అనంతరం సంఘం యొక్క నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షుడు తలారి లింగం, ఉపాధ్యక్షుడు దుంపల రాజు, ప్రధాన కార్యదర్శి చింతాల సిద్ధిరాములు, కోశాధికారి తిరుపతి ప్రశాంత్, సహాయ కార్యదర్శి గండి గారి వెంకటేష్, సంఘం యొక్క నాయకులు పాల్గొన్నారు,





# మహా కుంభాభిషేకం ,చక్రస్నానం తో ముగిసిన శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి సప్తదశ వార్షిక బ్రహ్మోత్సవాలు...

**తెలంగాణవీణ, కీసర**

కీసర మండలం చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆదివారం స్వామి వారికి మహా పూర్ణాహుతి అనంతరం స్వామి వారి శతగటభిషేకానికి మహా కుంభాన్ని ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతుల మీదుగా వెద పండితులకు అందజేశారు. పంచామృతాలు వివిధ రకాల జలాలు తో స్వామివారికి శతఘటభిషేకం ఘనంగా జరిగింది. అనంతరం సుదర్శన పెరమాల్ కి చక్రస్నానంతో బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. మూడు రోజులుగా శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం, సోలిస్ హాస్పిటల్ వారు ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు.





# ఐదవ డివిజన్ లో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి....

## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే భేతిశుభాష్ రెడ్డి

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

మల్లాపూర్ డివిజన్లో బిజెపిని బూత్ స్థాయి నుంచి పటిష్టపరిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మల్లాపూర్ లోని స్వాగత్ కన్వెన్షన్ హాల్లో డివిజన్ అధ్యక్షులు గూడురు శైలేష్ రెడ్డి (జీఎస్ఆర్)ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ నుంచి బిజెపి కార్పొరేటర్ ను గెలిపించుకునేందుకు అందరూ సైనికుల పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు శైలేష్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్లో బిజెపి బలోపేతానికి అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి, బిజెపిడివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్ర సాగర్,జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు దొడ్డి యాదగిరి, గంగాధర్, గణేష్,తిరుపతి రెడ్డి,లక్ష్మారెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సుజాత,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సబితా, డివిజన్ ఎస్సి మోర్చా అధ్యక్షుడు రామ్ చందర్, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ప్రజాపతి విజయ్ కిరణ్ రెడ్డి, నవీన్, శివ, వీరేష్, ఎల్లేష్ మాధవ్, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి చేతుల మీదుగా శైలేష్ రెడ్డి అధ్యక్ష నియామక పత్రాన్ని అందుకున్నారు.





# ఉగ్ర దాడికి నిరసనగా క్రొవొత్తుల ర్యాలీ

**తెలంగాణ వీణ /చేగుంట**

కాశ్మీర్ లో మొన్న జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా చేగుంట మండల పరిధిలోని చందాయి పెట్ గ్రామస్తులు ఆదివారం రాత్రి క్రొవొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి చర్యలు ఇక ముందు జరుగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టిగా జవాబు చెప్పాలన్నారు. మృతుల కు శాంతి చేకూరాలనీ, వారి కుటుంబాలు కు ధైర్యం ప్రసాదించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమం వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు, మైనార్టీ నాయకులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు



మొదటిపేజీ తరువాయి

# సాదాసీదాగా పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు

**శ్రీనగర్:తెలంగాణ వీణ**

ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది మరణించిన జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో తిరిగి సందడి నెలకొన్నది. ఉగ్రదాడి జరిగిన ఐదు రోజుల తర్వాత పర్యాటకుల తాకిడి పెరిగింది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్గామ్ బాటపట్టారు. (%ుశీబతీఱర్ం =వబతీఅ%) ఆదివారం విదేశీయులతోపాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన టూరిస్టులతో 'లిటిల్ స్విట్జర్లాండ్'గా పేరొందిన ఈ ప్రాంతం కళకళలాడింది. అయితే ఉగ్రదాడి జరిగిన బైసరన్ గడ్డి మైదానం ప్రాంతాన్ని మూసివేశారు.కాగా, ఉగ్రదాడి తర్వాత పహల్గామ్‌ను సందర్శించిన టూరిస్టుల్లో ఎలాంటి భయం కనిపించలేదు. ఉగ్రదాడుల వంటివి ఎక్కడైనా జరిగే అవకాశం ఉందని కొందరు తెలిపారు. 'ఆ సంఘటన ముగిసిపోయిందని మేం భావిస్తున్నాం. అందుకే ఇక్కడకు రావాలని నిర్ణయించాం' అని చెప్పారు. ట్రావెల్ ఏజెంట్లు, టూర్ గ్రూప్ మద్దతు ఉన్నందున తాము భయపడటం లేదని మహారాష్ట్రకు చెందిన ఒక బృందం తెలిపింది. 'మనం భయపడాల్సిన పనిలేదు. ఏం జరుగాలో అది జరుగుతుంది' అని ఆ గ్రూప్‌లోని ఒకరు అన్నారు.మరోవైపు సుందర కశ్మీర్‌ను తాను పదోసారి సందర్శిస్తున్నట్లు క్రొయేషియాకు చెందిన టూరిస్ట్ తెలిపాడు. ప్రతిసారీ చాలా అద్భుతంగా కనిపిస్తుందని చెప్పాడు. 'నేను పూర్తిగా సురక్షితంగా ఉన్నాను. ఇక్కడ ఏ సమస్య లేదు. ప్రతిచోటా ప్రజలు పలుకరిస్తున్నారు. ఎవరిలో ఎలాంటి భయం లేదు' అని అన్నాడు. 'మీరు భయపడితే ఇంట్లోనే ఉండవచ్చు. కానీ అక్కడ కూడా అది జరగవచ్చు. ఇది (ఉగ్రదాడి) ఐరోపాలోనూ జరుగుతుంది. ఇది ప్రతిచోటా జరుగుతుంది. ప్రపంచంలో ఎక్కడా కూడా పూర్తిగా సురక్షితమైన ప్రదేశం లేదు' అని మరో విదేశీ టూరిస్ట్ పేర్కొన్నాడు.

# మాజీ శాసన మండలి సభ్యులు ఎన్.రామచందర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..



**తెలంగాణ వీణ/ నాచారం:**

మాజీ శాసన మండలి సభ్యులు ఎన్.రామచందర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వారిని కలసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.రాజి రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, గంధమల్ల గోపి, క్రాంతికుమార్ మంజులవాణి మరియు ఇతర నాయకులు.



# హైదరాబాద్

## యాప్రాల్ మెహర్ బాబా కాలనీలో

# రోడ్డు కబ్జాకుయత్నం...

మున్సిపల్ అధికారులు కూల్చినా... వదలని వైనం...

30ఫీట్ల రోడ్డు స్వాహా చేసేందుకు కుట్ర...

రోడ్డును పరిరక్షించాలని కాలనీవాసులు డిమాండ్....

**తెలంగాణవీణ, యాప్రాల్**






మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్మేట్ డివిజన్ పరిధిలోని యాప్రాల్ మెహర్ బాబా కాలనీలోని ముప్పై ఫీట్ల రోడ్డును కబ్జా చేసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారనీ, కాలనీ రోడ్లను ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం కాలనీ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 1988-89లో అంజయ్య గౌడ్, చక్రపాణి, సుతి కీర్తి చేసిన లేఅవుట్లను 3జిపిఎ కింద సీతారామరావు ద్వారా విక్రయించారనీ, వీటిలో భాగంగా టి.ఆర్.కె. రావుకు గోమునీంద్ర ట్రస్ట్ ద్వారా భూములు బహూకరించబడ్డాయని తెలిపారు. మధుమతి ద్వారా మెహర్ బాబా కాలనీలోని ప్లాట్ నంబర్లు 81, 82 గిఫ్ట్ డీడ్ ద్వారా అందించారనీ అయితే, ఇటీవల ప్లాట్ నంబర్లు 81, 82 పరిధిలో ఉన్న 30 అడుగుల రహదారిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టే ప్రయత్నం చేస్తున్నారనీ ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే రెండు సార్లు రోడ్డు ఆక్రమణలను తొలగించినట్లు , అయినా ఆగకుండా టి.ఆర్.కె. రావు, మధుమతి, జితేందర్, కృష్ణ ప్రసాద్, అనంతరామశర్మ అనుచరులు రాత్రి రాత్రే సుమారు 40 మంది రౌడీలను తీసుకొచ్చి రోడ్డును ఆక్రమించేందుకు యత్నిస్తే అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. దుండగులు కాలనీలో భయభ్రాంతులకు గురిచేసి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసిరానీ దింతో జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, కాలనీలో ఏలాంటి కబ్జాలు జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై హైడ్రా కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి తమ కాలనీలోని రోడ్ల పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం కోశాధికారి శేషు, డా. శ్రీనివాస్, ప్రసాద్, రాజశేఖర్, చక్రధర్ రావు, హరికిషన్, భాగ్యవతి, సరిత, జయశ్రీలతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

**రోడ్డు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు- భాస్కర్ రెడ్డి**

మెహర్ బాబాకాలనీలోని గోమతి నరేంద్ర టెంపుల్ ట్రస్టు ముప్పై ఫీట్ల రోడ్డును ఆక్రమించుకునేందుకు పలు మార్లు ప్రయత్నిస్తే అడ్డుకున్నామనీ , కాలనీలోకి అసాంఘీకశక్తులను తీసుకోచ్చి టీఆర్కే రావు, మధుమతి అనుచరులు భయ భ్రాంతులకు గురి చేస్తూ రోడ్డును ఆక్రమించేయత్నం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ విషమై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని కేసులు కూడ నమోదైన విషయాన్ని గుర్తుచేశారు. ఉన్నత పదవుల్లో ఉండే వ్యక్తులు దౌర్జన్యంగా రోడ్డు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిం చడం సబబు కాదన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ

# గ్రాండ్ సక్సెస్...

కార్పొరేటర్ బన్నాల

వరంగల్ రజతోత్సవ సభకు భారీగా

బయలుదేరిన చిల్కానగర్ డివిజన్ నాయకులు

**తెలంగాణ వీణ,**

ఉప్పల్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్పొరేటర్ కార్యాలయం నుండి సుమారు 400 మంది టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం పిస్తా హౌస్ చౌరస్తాలో కార్పొరేటర్ గీతా ప్రవీణ్ బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు అనంతరం అక్కడ నుండి ఉప్పల్ బగాయతు కి చేరుకొని ఉప్పల్ నుండి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి అక్కడ నుండి వరంగల్ సభకు బయలుదేరడం జరిగింది.





## ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పాలకులు కృషి చేయాలి

### జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ - మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి

**తెలంగాణవీణ, కాప్రా**

ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పాలకులు కృషి చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఉప్పల్ మండల కౌన్సిల్ సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి పి.రామ్ నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76సంవత్సరాలు గడుస్తున్నా నేటికి దేశంలో ఆర్థిక అసమానతలు ఉన్నాయని, పేదవాడు మరింత పేదవాడు గా.... సంపన్నుడు మరింతసంపన్నుడుగా మారుతున్నారన్నారు. దేశంలో ఉన్న పౌరులందరికీ ఆహారం, దుస్తులు, ఇల్లు ముఖ్యమైనవని కానీ దేశంలో ఎంతమందికి ఇవన్నీ ఉన్నాయో దేశ, రాష్ట్ర పాలకులు స్పష్టం చేయగలరా అని వారు ప్రశ్నించారు...?. దేశం అభివృద్ధి చెందడమంటే ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమేనని వారు ఉద్ఘటించారు. అదే విధముగా రాష్ట్రంలో ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా నేడు దేశంలో విభజన రాజకీయాలు జరుగుతున్నాయని, శత్రు దేశం పాకిస్థాన్ భారత పౌరులపై అమానుషంగా వ్యవహరించడం సహించరానిదన్నారు. ఈ సమయంలో దేశ ప్రజలంతా ఐక్యమత్యంగా వుండాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం అధ్యయనం ద్వారా పోరాటాలు నిర్వహిస్తున్నదని వారు అన్నారు. ప్రజలందరికి ఉపాధి అవకాశాలు




కల్పించేలా ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల సహాయ కార్యదర్శి కె. ధర్మేంద్ర, కార్యవర్గ సభ్యులు బషీర్,రాజేందర్,భిక్షపతి, టి. సత్య ప్రసాద్, కృపాకర్, జాన్, సభ్యులు ఎండీ. అక్బర్,జంగారెడ్డి,మల్లేష్, శ్రీనివాస్,సతీష్ కుమార్, అక్బర్ పాషా,సమీర్, రజిని,విజయ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కెల్లా

# అన్నదానం గొప్పది...

తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత

**తెలంగాణ వీణ/తార్నాక:**

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదనీ తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పేర్కొన్నారు. లాలాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమావాస్య అన్నదాన వితరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా కల్వ సుజాత మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా లాలాపేట ఆర్యవైశ్య సంఘం తరఫున అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని సంఘ సభ్యులను అభినందించారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టేందుకు ఆర్యవైశ్యులు ఎల్లప్పుడు ముందుంటారని తెలిపారు. అన్నదానం వితరణకు సహకరించినమడిపడిగ శ్రీనివాస్ గుప్తా,వెంకటేశ్వర్లు గుప్త, రాము గుప్త లకు సంఘ సభ్యులు అభినందనలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి నెల అమావాస్య రోజు దాన వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసంఘం శాశ్వత గౌరవాధ్యక్షులు నేతి రాములు గుప్త, అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి పందిరి సాంబశివరావు గుప్తా, కోశాధికారి ఎనిశెట్టి భాస్కర్ గుప్తా, మహిళా విభాగం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీదేవి, కాపర్తి ఇంద్రయ్య, ఉపాధ్యక్షులు ఎం.రవి ప్రకాష్, కార్యవర్గ సభ్యులు (మీడియా) ఆర్.కిరణ్ కుమార్ గుప్తా తో పాటు సభ్యులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

లింగాల మండలం నుంచి 3,000 మంది బిఆర్ఎస్ శ్రేణులు

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేటి తిరుపతయ్య జంబుల హనుమంత్ రెడ్డి

**నాగర్ కర్నూల్. ఏప్రిల్ 27**

**తెలంగాణ వీణ**

బిఆర్ఎస్ 25వ వజ్రోత్సవ సభకు లింగాల మండలం నుండి వేలాది మంది బిఆర్ఎస్ శ్రేణులు వరంగల్ కు తరలి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేటి పిఎసిఎస్ చైర్మన్ సీనియర్ నాయకులు జంబుల హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో నుండి వందలాదిమంది చొప్పున బిఆర్ఎస్ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో వరంగల్ ఈ సందర్భంగా జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య. పిఎసిఎస్ చైర్మన్ జాంబుల హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలు మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని రాబోయే సర్పంచ్ ఎంపిటీసీ స్థానిక ఎన్నికలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ వారే గ్రామ ప్రథమ పౌరులుగా అవుతారని ఎక్కడ కూడా కొత్త పథకాలు అమలు చేసిన దాఖలాలు లేవని బిఆర్ఎస్ పార్టీ హయం లో చేసిన పథకాలు మాత్రమే పేదలకు అందినాయనీ లింగాల మండలం మగ్దుంపూర్ చౌరస్తా నుండి బిఆర్ఎస్ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల వజ్రోత్సవ సభ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ లేకుంటే ప్రత్యేక తెలంగాణ వచ్చేదే కాదని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పోరాటాల ఫలితంగా .విద్యార్థు ఆత్మ బలిదానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొనియాడారు. తరలి వెళ్లేందుకు అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు స్లొగన్స్ చేస్తూ ర్యాలీగా బస్సులు అచ్చంపేట నియోజకవర్గం మీదుగా తరలివెళ్లారు. లింగాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు 3000 మంది బిఆర్ఎస్ నాయకులు వరంగల్ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య. పిఎసిఎస్ చైర్మన్ జంబుల హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులకు స్వాగతం పలికారు. రాబోయే స్థానిక ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో







గెలుస్తామని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చి గ్రామాలలో కొత్త రూపురేఖలు మారుస్తారని కొనియాడారు. ఈ యొక్క వరంగల్ సభకు అన్ని గ్రామాల నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

తెలంగాణ వీణ

జనరల్

NEWS

సోమవారం 28 ఏప్రిల్ 2025

# ఉచిత వేసవి శిక్షణ శిబిరము

**చందూరు/ సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 27 తెలంగాణ వీణ:**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం ఆధ్వర్యంలో మరియు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ సంయుక్తంగా ఉచిత వేసవి శిక్షణ శిబిరం ను మే 1వ తేదీ నుండి జూన్ 6 వ తేదీ వరకు నిర్వహించబడుతుంది శిక్షణ శిబిరంకు సంబంధించినటువంటి క్రీడా మైదానమును పరిశీలించడం జరిగింది అని స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం వ్యవస్థాపక అధ్యక్షులు, కోచ్ సిలివేరు సైదులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు వయస్సు 14 సంవత్సరాలు లోపు పిల్లలకు ఉచిత వేసవి శిక్షణ శిబిరములో టైక్వాండ , యోగాను మరియు 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాలీబాల్ క్రీడలో ఉచితంగా మే 1వ తేదీ నుండి జూన్ 6 వ తేదీ వరకు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు శిక్షకులచే పిల్లలకు నేర్పించబడుతుంది.

మండల కేంద్రంలోని 18 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాలకు వేసవికాలం సెలవులు దృష్ట్యా పిల్లలకు క్రీడలపై ప్రాధాన్యం కల్పించాలని ఇటువంటి ఉచిత శిక్షణ కేంద్రం లను వినియోగించుకోవాలని తల్లిదండ్రులు తమ పిల్లలకు చరవాణి వైపు అలవాటు పడకుండా క్రీడల పై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించి, స్పోర్ట్స్ క్లబ్, నారాయణపురం ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరమును మండల కేంద్రంలోని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరుతున్నాము. శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత శిక్షణ పొందిన బాల బాలికలకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది.

ఈ కార్యక్రమంలో కోచ్, ఫిజికల్ డైరెక్టర్ సుక్కగిరి, సామాజికవేత్త బైకని నరేందర్ సభ్యులు చిలువేరు రాజు, గొల్లూరి యశ్వంత్ సాగర్, సికిలమెట్ల సురేష్ స్వామి పాల్గొన్నారు.



ఇట్లు
సిలువేరు సైదులు
స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు
నారాయణపురం మండలం.

# పహల్గం ఉగ్ర దాడి తో భారతీయుల రక్తం మరిగిపోతుంది

- దేశ, ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ నిరసన బాటలో ఉన్నాయి
- రాష్ట్రంలోని బిఆర్ఎస్ రజతోత్సవ సభ తో రాజకీయ పండగ చేసుకుంటుంది
- మన్ కి బాత్ వీక్షించిన సందర్భంలో జిల్లా అధ్యడిక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు

**కరీంనగర్ తెలంగాణ వీణ**

జమ్మికుంట పట్టణ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ 178 వ పోలింగ్ బూత్ లో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్ర దాడితో భారతీయుల రక్తం మరిగిపోతుందని, ఇది వాస్తవమని , దేశ ప్రజల మనసులో ఉన్న భావనను ప్రధాని మోదీ మన్ కి బాత్ సందర్భంగా తెలియజేశారని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ దేశ, ప్రపంచవ్యాప్తంగా అనేక నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని భారతీయులందరూ కోరుకుంటున్నారని , ఈ విషయంలో దేశమంతా ఒకే తాటిపై కి వచ్చిందన్నారు. గత ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు ఉగ్ర దాడిని ఖండించి, కనీసం నిరసన వ్యక్తం చేయడానికి బయటికి రాలేక పోయారని నేడు సిల్వర్ జూబ్లీ పేరిట ఆ పార్టీ చేపట్టిన వేడుకలతో రాజకీయ పండుగ సంబరాలుచేసుకోవడానికి బయటికి వచ్చారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, కంకణాల రమాదేవి, ఇంచార్జీ ప్రవీణ్ రెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, ఆవాల రాజిరెడ్డి, దొంతుల రాజు కుమార్, బచ్చు శివన్న, మోతె స్వామి, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, ఇటుకాల స్వరూప ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, బూరుగుపల్లి రాము, యగ్గని చందు, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, కొండ్రా సులోచన, గండికోట సమ్మయ్య, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి బీసీ సంఘం ఆధ్వర్యంలో కొవత్తులతో నివాళులు

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కాశ్మీర్ పహాల్గం లో భారతీయులపై జరిగిన టెర్రరిస్టులు దాడికి నిరసనగా టెర్రరిస్టుల దాడిలో చనిపోయిన వారి ఆత్మ శాంతించాలని బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవత్తులతో నివాళుల కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ తహశీల్దార్ నరేంద్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్ లు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం ఆర్డీఓ మహేశ్వర్ సార్ మాట్లాడుతూ నిరాయుదులైన పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఈ దాడిని దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠం తో ఖండించాల్సిన విషయమని అన్నారు. భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని తీవ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్ , నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , గిర్దావార్ పట్టేంశ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్ , మంతెన కిరణ్ , దుంపటపల్లి మురళి , మహిళా సంఘం అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ , యువజన సంఘం జిల్లా కార్యదర్శి శీలం అజయ్ కుమార్, జిల్లా నాయకులు ఆకుల సురేష్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, వాయిల రాజకుమార్ , సాయిరి శరత్ కుమార్ , పురుషోత్తం ఆశిష్ గౌడ్, పి.శ్రీనివాస్, రఘు మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# ఈ వేసవిలోనైనా అందరికీ అందుబాటులోకి వచ్చేనా

**చందూరు ఏప్రిల్ 27 తెలంగాణ వీణ:**

చందూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్కులు నిరుపయోగంగా మారాయి. అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన పార్కులు నేటి వరకు ఎవరికీ అందుబాటులోకి లేకుండా నిరుపయోగంగా మారాయి. మున్సిపల్ కేంద్రాల్లో మూడు పార్కులు ఏర్పాటు చేయగా ఒకటి పోలీస్ స్టేషన్ పక్కన, మరొకటి ప్రభుత్వ ఆసుపత్రి పక్కన, మరొకటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మూడు పార్కులు ఎవరికీ అందుబాటులో లేకుండా నిరుపయోగంగా ఉన్నాయి. పెద్దలు వ్యాయామం చేయడానికి పార్క్ చుట్టూ నడకదారులు ఏర్పాటు చేశారు. వేసవిలో పిల్లలు ఆటలు ఆడడానికి పార్కులో ఏర్పాటు చేసిన జారుడు బండలు మరికొన్ని ఆట వస్తువులు అలంకారప్రాయంగా పార్కులో నిరుపయోగంగా ఉన్నాయి. ఇకనైనా పార్కులపై దృష్టి పెట్టి అందరికి ఉపయోగకరంగా ఉండేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహను కలిసిన ఆయుష్ వైద్య సంఘం సమస్యలు పరిష్కరించాలని వినతి

**కరీంనగర్ తెలంగాణ వీణ**

తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఎమ్ ఆయుష్ వైద్యుల సంఘం బాధ్యులు ఆదివారం రోజున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి , సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా మూడు అంశాలను పరిష్కరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆయుష్ మెడికల్ ఆఫీసర్ రిక్రూట్మెంట్ లో మిగిలిన పోస్టులను కూడా కలిపి రిక్రూట్మెంట్ త్వరగా పూర్తి చేయాలని,గత పన్నెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనంఅందించాలనివినతిపత్రంలో కోరారు. దీనిపై ఆరోగ్య శాఖమంత్రి గారు సానుకూలంగా స్పందించి , దశలవారీగా సమస్యలు పరిష్కరిద్దామని ఆయుష్ సంఘానికి తెలియజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రికి ఆయుష్ సంఘ బాధ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమోహన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభాకర్ , డా. శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సవిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాస్తు చెట్టును ఢీకొని ఓ వ్యక్తి మృతి

**తెలంగాణ వీణ /చిన్నశంకరంపేట ఏప్రిల్27**

ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మోటర్ బైక్ తో చెట్టు ఢీకొని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై కథనం ప్రకారం...చిన్న శంకరం పేట మండలం మడూర్ గ్రామానికి చెందిన సంది గళ్ళ ఎల్లం తన బైక్ పై మెదక్ వెళుతున్న క్రమంలో కొరివిపల్లి గ్రామ శివారులో కుక్కని తప్పించబోయి చెట్టుకు ఢీకొని మృతి చెందాడు. మృతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపాడు.



# సుల్తానాబాద్ లో అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

- నలభై రెండు సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఏప్రిల్-27తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పంతొమ్మిది వందల ఎనభై రెండు పంతొమ్మిది వందల ఎనభై మూడు ఎస్ ఎస్ ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సుల్తానాబాద్ మండలం నరసయ్య పల్లె గ్రామ శివారులోని విజయ గార్డెన్స్ లో వైభవోపేతంగా జరిగింది. అప్పటి గురువులు కె.సాంబయ్య, బీ .రఘు, బి. రామచంద్ర రెడ్డి, ఆర్. వెంకటేశ్వర్లు లు ముఖ్య అతిథిలు గా హాజరై ఆశీస్సులు అందజేశారు. అన్ని బంధాల కంటే స్నేహబంధం మే గొప్పదని అన్నారు. ప్రస్తుతం వైజ్ఞానికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ. మానవ సంబంధాల మనుగడ ప్రమాదం అంచున పయనిస్తోందన్నారు. మానవ సంబంధాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని గురువులు సూచించారు.అనంతరం గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది. అమరులైన పూర్వ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. పూర్వ విద్యార్థులను జ్ఞాపికలతో సన్మానించారు..

ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ కడారి అశోక్ రావు, నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మిన్హాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి టీ.కే. శ్రీనివాస్, కోశాధికారి పురం హరికిషన్, ఉపాధ్యక్షులు రమాదేవి, సామల హరికృష్ణ, వల్స నీలయ్య, దేవయ్య, మధుసూదన్ రెడ్డి, అంజమ్మ , మల్లేశం, కే మల్లయ్య, కే .రాజయ్య, కే. శ్రీనివాస్, కే . శంకరయ్య,రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు..



# 10 వ వార్డ్ లో హై వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ అధికారులు

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, సూచన మేరకు గోవిందా చారి గల్లీలో సునీల్ అండ్ జబ్బర్ భాయ్ ఇంటి ముందట లో వోల్టేజ్ సమస్య వలన ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు కొత్తగా స్తంభాన్ని విధించి కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు అమర్చారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో హై టెన్షన్ వైర్లను తొలగిస్తామని హామీ ఇచ్చారు.కాలనీలో ఎ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే దాన్ని పరిష్కరిస్తామని విద్యుత్ అధికారి ఏఈ సాయి కృష్ణ అన్నారు.పిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కి మిగతా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరామని అన్నారు.కార్యక్రమంలో బాలేశ్వర్ సార్ వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానుతుల్లా,సునీల్ పాలడుగు శేఖర్,లైన్మెన్ బాలరాజ్,సాయి ఇతరులు పాల్గొన్నారు.



# బంజారాహిల్స్‌లో 1.5 కేజీల గంజాయి స్వాధీనం

**బంజారాహిల్స్, ఏప్రిల్ 27 :తెలంగాణ వీణ**

అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని ఉదయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న బి.రఘు(25) సమీపంలోని స్టార్ ఆస్పత్రిలో కార్డియాలజీ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. ఇటీవల రఘుకు మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన షేక్ అమ్జాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను గంజాయి తీసుకువచ్చి ఇస్తానని, దాన్ని కస్టమర్లకు అమ్మితే భారీగా లాభాలు వస్తాయని అమ్జాద్ చెప్పడంతో గత కొంతకాలంగా రఘు గంజాయి విక్రయిస్తున్నాడు.

తెలంగాణ వీణ
నిజం నిర్భయ తెలుపుతుంది..
సోమవారం 28 ఏప్రిల్ 2025
జనరల్
NEWS

# కార్మికుల పండుగ మేడే ను జయప్రదం చేయండి

### దాసరిపాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు

**తెలంగాణ వీణయాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రపంచ కార్మిక దినోత్సవం కార్మికుల పండుగ మేడేను జయప్రదం చేయాలని సిఐటియు,జిల్లా అధ్యక్షులు దాసరి పాండు ఆదివారం అన్నారు.సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో నీ సివిల్ సప్లై గోదాముల ఆవరణలో హమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ,కార్మిక వర్గం ఐక్యంగా అమెరికా దేశ దేశంలో చికాగో నగరంలో పెట్టుబడుదారి విధానానికి వ్యతిరేకంగా పని గంటలు తగ్గించాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని అనేక పోరాటాలు చేసి వేలాదిమంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు తో సాధించుకున్నదే మేడే పండుగ అని నేటి కేంద్ర ప్రభుత్వం ఆరోజు కార్మిక వర్గం చేసిన ప్రాణ త్యాగాలు పోరాటాలను నిర్వీర్యం చేస్తూ దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ,కార్మిక చట్టాలను అమలు చేయకుండా కనీస వేతనాలు చెల్లించకుండా కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా చేస్తున్నాయని నేటికీ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా పెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో ఏర్పడిన మేడేను కార్మిక వర్గం కుల మత ప్రాంతాలకు అతీతంగా పండుగలాగా జరుపుకోవాలని వారోత్సవాలు నిర్వహించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తయ్య, రామకృష్ణారెడ్డి,ఎల్లయ్య, నరసయ్య, వెంకటేశం, కోటేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

### ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలి.

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**తెలంగాణ వీణయాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని స్వయంగా పరిశీలించేందుకు కలెక్టర్ పోచంపల్లి మండలంలోని వంకమామిడి గ్రామంలో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు.వారం రోజుల్లో 40 ఇండ్లు బేస్మెట్ వరకు పూర్తవుతున్నందున కలెక్టర్ అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు రాములు స్పందిస్తూ తనకు బేస్మెంట్ కట్టగానే లక్ష రూపాయలు తన ఖాతాలో జమ చేసినందుకు కలెక్టర్,కు కృతజ్ఞతలు తెలిపారు.ఇల్లు నిర్మాణం పూర్తి కాగానే శాసనసభ్యులను,మిమ్మల్ని గృహప్రవేశానికి పిలుస్తానని తప్పనిసరిగా రావాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశాడు.ఈ సందర్భంగా ఇల్లు మొదలు పెట్టని 27 మంది లబ్ధిదారులతో మాట్లాడుతూ మహిళలు తమ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది త్వరితగతిన మొదలు పెట్టాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి తాసిల్దార్ ఎంపీడీవో తదితర అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

**లింగాల ఏప్రిల్ 27, తెలంగాణ వీణ**

బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాల సందర్భంగా నేడు ఆదివారం వరంగల్ లోని ఎల్కతుర్తి లో నిర్వహించే భారీ రజతోత్సవ సభకు లింగాల మండల పరిధిలోని సురపూర్ నుంచి బీఆర్ఎస్ నాయకులు గ్రామం నుంచి భారీగా తరలి వెళ్లారు తాజా మాజీ సర్పంచ్ బాత్క లక్మమ్మ శ్రీనివాస్ యాదవ్. సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ నాయకత్వంలో మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేటి తిరుపతయ్య.పిఎసిఎస్ చైర్మన్ జంబులా హనుమంత్ రెడ్డి . ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లారు ఉదయం ఏడు గంటలకే గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి బహిరంగ సభకు తరలి వెళ్లారు, ఈ కార్య క్రమంలో బి అర్ ఎస్ నాయకులు తదితరులు తరలి వెళ్లారు



# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన - డాక్టర్ కోడి శ్రీనివాసులు





**చండూరు ఏప్రిల్ 27 తెలంగాణ వీణ:**

చండూరు మున్సిపల్ కేంద్రంలో స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆదివారం నాడు శ్రీ శ్రీనివాస హాస్పిటల్స్ మరియు హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గాంధీజీ విద్యాసంస్థల సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 400 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మెడిసిన్స్ ను అందించారు. ఈ వైద్య శిబిరంలో నొప్పులు, ఎముకల జాయింట్స్, బిపి, షుగర్, కిడ్నీ మరియు స్త్రీల వ్యాధుల విభాగాలకు సంబంధించినటువంటి ప్రసిద్ధమైనటువంటి వైద్యులు విచ్చేసి పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను అందజేశారు. అదేవిధంగా రక్తపోటు తనిఖీలు, షుగర్ పరీక్షలు, డెన్సిటీ టెస్ట్ లను ఉచితంగా నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం అద్భుతమైన విజయాన్ని సాధించి, 400 మందికి విలువైన ఆరోగ్య సేవలు అందించింది. ఇలాంటి మంచి కార్యక్రమంను ప్రజలకు నిర్వహించినందుకు గాను శ్రీనివాస హాస్పిటల్ మరియు హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థలు మరియు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మరియు రైస్ మిల్ అసోసియేషన్ నల్గొండ తాలూకా సెక్రెటరీ తేలుకుంట్ల శ్రీనివాసులు అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జె. నరేందర్ రెడ్డి, నొప్పుల స్పెషలిస్ట్ డాక్టర్ గంగాధర్, యూరాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ నిషిత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మారుతీ రావు , ఫిజియోథెరపీ డాక్టర్ సౌమ్య, ఫార్మసిస్టు వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ముషరఫ్, పావని, మౌనిక, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఆంజనేయులు, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం ... అపార నష్టం

**తెలంగాణ వీణ వలిగొండ మండలం ఏప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షంతో నష్టాన్ని మిగిల్చిందని రైతన్నల్లో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వలిగొండ మండలంలోని ఆదివారం ఉదయం కురిసిన వర్షానికి వరి పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా కోసిన వరి మార్కెట్లో ఎండపోసి మ్యాచర్ కోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు అకాల వర్షంతో మళ్లీ ఎండపోసి మ్యాచర్ వచ్చేవరకు ఎండ పొయ్యాలి కాబట్టి తలనొప్పిగా మారిందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతన్నకు ఒకవైపు నీరు సరిపోక ఎండిపోతే మరోవైపు తెల్ల కంకితో 50 శాతం నష్టం వచ్చింది .ఇప్పుడు అకాల వర్షంతో తీవ్రమైన నష్టం జరిగింది. రైతన్నల బాధను ప్రభుత్వం అర్థం చేసుకొని ప్రభుత్వం పరంగా సహాయం అందించాలని కోరుతున్నారు.



# వరంగల్ సభ కు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**చండూరు ఏప్రిల్ 27 తెలంగాణ వీణ:**

మునుగోడు నియోజకవర్గం నుండి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చండూరు మునుగోడు, నాంపల్లి, మర్రిగూడ ,నారాయణపూర్ మండలాల నుండి అధిక సంఖ్యలో వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో జరిగే బహిరంగ సభకు కార్యకర్తలు నాయకులు వాహనాలలో భారీగా ర్యాలీతో తరలి వెళ్లారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాటి సతీష్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న,ఎత్తపు మధుసూదన్, రావు, అనిల్ రావు,వెంకన్న, జగదీష్, రఘు, ఇరిగి రామకృష్ణ, రామన్న వీరితో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.






# కంఠమహేశ్వరుని పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన

### - ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డి

**తెలంగాణ వీణ అడ్డగూడూరు మండలం ఏప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ నారాగోని అంజయ్య ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి పండుగకు ముఖ్యఅతిథిగా హాజరైనా మహబూబు నగర్ ఎమ్మెల్యే యే న్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధులు గా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది,

అంతకముందు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ లక్ష్మయ్య, కంబాల వీరయ్య ,గౌడ సంఘం నాయకులు అంబయ్య, మోల్కపూరి శ్రీకాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కప్పల రాజేష్ గౌడ్, షకీల్, చంటి, నలమాద సతీష్, పత్రేపాటి పాండు, ఎల్లముల వీరేష్, కన్నెబోయిన శంకర్, ప్రవీణ్, సురేష్, నరేష్, ప్రశాంత్, గండేల రవి, అజయ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం ఆపేయాలి

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా, రేణికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నాగేష్ కుమార్, ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసినటువంటి జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం డబ్బు చప్పులతో భారీ ఊరేగింపు చేయడం జరిగింది, ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ, కలలు కన్న స్వరాజ్యం, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని అభాసుపాలు చేస్తూ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలను వ్యతిరేకిస్తూ, గత పార్లమెంటు సమావేశాలలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, చేసినటువంటి వ్యాఖ్యలను ఖండించి, బిజెపి పార్టీ అసత్య ప్రచారాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం ఆపివేయాలని, ప్రజలు బిజెపి చేసే విష ప్రచారాలు గమనిస్తున్నారాని భవిష్యత్తులో ప్రతి అబద్ధానికి మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలియజేశారు, అదేవిధంగా మొన్న కాశ్మీర్ పహల్గాం లో జరిగినటువంటి ఉగ్రదాడిని ఖండిస్తూ, అమరులైనటువంటి వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారికి స్వర్గలోక ప్రాప్తి చేకూరాలని ప్రార్థించారు, ఈ ఉగ్ర దాడి పాకిస్తాన్ ముష్కరుల పిరికిపందచర్యగా అభివర్ణించారు, ఇలాంటి ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపి తీవ్రవాదాన్ని అంతమందించాలని దానికి దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో మద్దతు ఇస్తాయని దేశం ఫస్ట్ రాజకీయం నెక్స్ట్ అనే సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ పాటిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్, ఇంజ నరేష్, నమిలే కేదార్ గౌడ్, మేడిశెట్టి సురేష్, గౌర భక్కులు, రేణికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి బొద్దుల మౌనిక, మాజీ ఎంపిటిసి కోరే లలిత, మహిళా గ్రామ శాఖ అధ్యక్షురాలు ఉపేంద్ర, పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ కోరే వీరయ్య, బుడిగె నరసయ్య, నాగపూర్ భాస్కర్, బూరుగు నర్సిరెడ్డి, కరాటే బాలు, మాజీ ఎంపిటిసి రాంగళ్ళ కృష్ణ, కోరే మల్లయ్య, కొక్కొండ సిద్ధులు, రంగ ఆంజనేయులు, రావుల హరిబాబు, గొర్రె మల్లేశం, పోసుగొండ రాములు, బాలరాజు, రంగా రాములు, బొద్దుల ఆదినారాయణ, బాల నరసయ్య, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

# దేశంలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా, కాంగ్రెస్ పార్టీ నమూనాలు లేకుండా చేయాలనుకుని బిజెపి మతతత్వ ఆశిస్తూ పెట్టుబడిదారీ విధానాలను సేవాదళ్ కార్యకర్తలు ప్రజలలోకి తీసుకువెళ్ళాలి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అఖిల భారత సేవాదళ్
అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ఆదేశానుసారం రాష్ట్ర సేవా అధ్యక్షులు మిద్దెల జితేందర్, నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ చౌరస్తా వద్ద 19వ వార్డులో ప్రతినెల చివరి ఆదివారం కాంగ్రెస్ పార్టీ పతాకావిష్కరణ చేసి కాంగ్రెస్ పార్టీ విధి, విధానాలను ప్రజల్లోకి తీసుకు పోవడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పతాకావిష్కరణకు ముఖ్యఅతిథిగా బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, విచ్చేసి పతాకావిష్కరణ చేసి మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం పూర్వం, స్వాతంత్రం తరువాత, ఆధునిక భారతదేశ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ వేసిన మూలాలే ఈ దేశ ప్రజల సంక్షేమానికి నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ విజ్ఞానాన్ని, విద్య, సాగునీటి, ప్రజా సంక్షేమ, ఆధునిక భారత విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వలెనే ఈ రోజు ప్రపంచ దేశాలతో భారత్ పోటీపడుతున్న విధానాల వల్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రను ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నమూనాలను విధ్వంసం చేయాలని ఆలోచనతో నరేంద్ర మోడీ మతతత్వ విధానాలతో, ఆశిస్తూ పెట్టుబడిదారులకు ఒకరిద్దరికి దేశ సంపదను దోచిపెడుతూ నిన్నగాకమున్న పచ్చని కొండలు ఆహ్లాదకరమైన కాశ్మీర్ లోని పహల్గాం యాత్రికులపై ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి ఖండిస్తూ భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ భారతదేశలో అశాంతి, అభద్రతాభావంతో, ఉగ్రవాదం, ప్రేరేపిత వాదనలతో దేశాన్ని విచ్ఛిన్నం చేసే వారిని అదుపు చేయలేక కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేయాలన్నటువంటి ఆలోచనలను మనమంతా ఈ దేశానికి ఆధునిక నాయకుడు ఉగ్రవాద దాడులతో ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, ఆత్మ బలిదానం ఈ దేశాన్ని తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం మతతత్వ, మనువాద, ఫాసిస్ట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా ప్రజలకు కులమాతాలకతీతంగా ప్రేమను పంచాలని



నఫ్రత్ చోడో – భారత్ జూడో ద్వారా కాలుకు బల్పం కట్టకుండా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు తిరిగినటువంటి నాయకుడు రాహుల్ గాంధీ, ఆదేశాలను పట్టణంలో గ్రామ గ్రామాన సేవాదళ్ ద్వారా తీసుకొని ప్రజలలో మమేకమై మోడీ విధానాలను తెలియ చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదళ్ అధ్యక్షులు దాకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్లు వడిచర్ల కృష్ణ యాదవ్, దేవరకొండ నరసింహ చారి, కైరం కొండ వెంకటేష్, ఎండి లైక్ అహ్మద్, మార్కెట్ డైరెక్టర్ తాడూరి నరసింహ, నాకోటి రాము, ఏషాల ఉమాకాంత్, చిన్నగారి బలరాం, ఎండి అక్రమ్, పుట్ట శివ, పల్లెపాటి రామాంజనేయులు సంతోష్ మాత టెంపుల్ ధర్మకర్త, సోమ రవీందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్ కానుగంటి తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో గ్రామానికి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన కొర్ర రవి నాయక్

**శంషాబాద్. ఏప్రిల్ 27. తెలంగాణ వీణ**



భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా అధ్యక్షుడు కొర్ర రవి నాయక్ తన సొంత డబ్బులతో మదనపల్లి కొత్త తండాకు వీధి దీపాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి తండాకు వెళ్లే దారిలో దాదాపు 50 వీధిలైట్లను తన సొంత డబ్బులతో ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా ప్రతినిధులు లేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన వంతు సహకారంగా తండా వరకు వీధిలైట్లు ఏర్పాటు చేసినట్లు రవి నాయక్ తెలిపారు. రాత్రిపూట జాతీయ రహదారి నుండి గ్రామానికి వచ్చి పోయే వారికి ఇబ్బంది కలుగుతున్నదని వారికి రక్షణ లేకుండా పోతున్నదని దీన్ని దృష్టిలో ఉంచుకొని వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వీధి దీపాల వలన మదనపల్లి కొత్త తండా ప్రజలతోపాటు పెద్ద షాపూర్ తండా గ్రామస్తులకు కూడా ఎంతో సౌకర్యంగా ఉంటుందని రవి నాయక్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి కావాల్సిన సహకారాన్ని తాను ఎల్లప్పుడూ అందిస్తానని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న వాటిని తీర్చడానికి తాను ముందు ఉంటానని ఆయన పేర్కొన్నారు.

# వరంగల్ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

**తెలంగాణ వీణ మోత్కూరు ఏప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ పనకబండ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు రజితోత్సవ సభకు అధిక సంఖ్యలో పాల్గొని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు మద్దతు తెలపాలన్నారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు జండా ఆవిష్కరణ చేసి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే రజితోత్సవ సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వాహనాలలో భారీగా తరలి వెళ్ళినారు.



# గొల్లపల్లి క్రికెట్ టైటిల్ గెల్చుకున్న ఫ్రెండ్స్ క్రికెట్ జట్టు

**శంషాబాద్. ఏప్రిల్ 27. తెలంగాణ వీణ.**

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని చిన్న గొల్లపల్లి లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో ఫ్రెండ్స్ క్రికెట్ జట్టు టైటిల్ గెలుచుకున్నది. విజేత జట్టు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొడిగంటి ప్రశాంత్ రెడ్డి బహుమతులు అందజేశారు. రెండు రోజులపాటు జరిగిన ఈ టోర్నమెంట్లో వివిధ గ్రామాలకు చెందిన జట్లు ఇందులో పాల్గొని తమ ప్రతిభను కనబరిచాయి. విజేత జట్టును ప్రశాంత్ రెడ్డి అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు

**తెలంగాణ వీణ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేస్తున్న సంక్షేమ పథకాలకు అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామ నుండి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఆత్మకూరు వైస్ ఎంపీపీ భాష బోయిన పద్మ పాపయ్య, కూరెళ్ళ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాష బోయిన సత్యనారాయణ, ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, సమక్షంలో కూరెళ్ళ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన 23 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారు కప్పల, నరసయ్య, కొమ్ము సురేష్, నార్కట్టపెల్లి రవి, కూరెళ్ళ రమేష్, నార్కట్పపల్లి సహదేవ్, నిమ్మల నరసింహ, నార్కెట్పల్లి రవి, శ్రీను, భాష బోయిన మల్లయ్య, కూరెళ్ళ మచ్చగిరి, జోగు సాయిలు, నర్కాటపెల్లి మల్లయ్య, బూర్గు నర్సయ్య, గడ్డం యాదగిరి, ఉప్పల కిష్టయ్య, మేకల కిష్టయ్య, ఆంబోజు సత్తయ్య, చేరారు, వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఘనగాని శ్రీనివాస్, ఎండి మొగులాన్, కె రవి, బి లింగం, డాక్టర్ లక్ష్మయ్య ఎన్ స్వామి, బి వెంకటయ్య, ఉప్పల, నరసయ్య నాయకులు ఉన్నారు.



# క్యాంపు రాయవరం నుండి ఛలో వరంగల్ సభకు

**అచ్చంపేట. ఏప్రిల్ 27 తెలంగాణ వీణ**

బిఆర్ఎస్ 25వ వజ్రోత్సవ సభకు లింగాల మండలం క్యాంప్ రాయవరం గ్రామం నుంచి వరంగల్ సభకు నాయకులు ప్రత్యేక ఆర్ టీ సీ .బస్ లు తరలి వెల్లార. గ్రామంలో ముఖ్య కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేశరు. అనంతరం సభకు తరలి వెల్లారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అహర్నిశల కృషిచేసిన బిఆర్ఎస్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 25 సంవత్సరాలు బిఆర్ఎస్ వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. రాబోయే ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ స్థానిక ఎన్నికలు బిఆర్ఎస్ సత్తా చాటుతుందని సూచించారు. అదేవిధంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అయి తీరుతారని అప్పుడే రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం బి అర్ ఎస్ క్యాంపు రాయవరం నరేష్. పరమేష్. ఎస్ యాదయ్య. బురాన్. చినయ్య. పెద్ద నారాయణ. లింగస్వామి. శాము. మల్లేష్. వెంకటేష్. వెంకట్ స్వామి.శ్రీను. శ్రీను, గణపతి. తది తరులు పాల్గొన్నారు.




# వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లిన గులాబీ శ్రేణులు

## పద్మనపల్లి తాజా మాజీ సర్పంచ్ దేవి సేవ్య నాయక్

**అచ్చంపేట. ఏప్రిల్ 27 తెలంగాణ వీణ**

బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాల సందర్భంగా నేడు ఆదివారం వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు లింగాల మండల పరిధిలోని పద్మనపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెల్లారు తాజా మాజీ సర్పంచ్ దేవి సేవ్య నాయక్ నాయకత్వంలో. జిల్లా బిఆర్ఎస్ నాయకులు కేటి తిరుపతయ్య.

పి ఎ సి ఎస్ చైర్మన్ జంబుల హన్మంతు రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వరంగల్ సభకు భారీగా తరలి వెల్లారు ఉదయం ఏడు గంటలకే గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి సభకు బహిరంగ సభకు వాహనాల్లో తరలి వెల్లారు సభకు వెళ్లిన వారిలో శ్రీను. సలేశ్వరము.హన్మంతు నాయక్. తది తరులు పాల్గొన్నారు.



# అప్పాయిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ

## బిఆర్ఎస్గ్రామ పార్టీ అధ్యక్షులు బళ్లారి రాము

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27, తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ ముఖ్యమంత్రివర్యులు ఎంతో కృషి వల్ల తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని బిఅర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బళ్లారి రాము అన్నారు. ఆదివారం లింగాల మండల పరిధిలోని అప్పా యి పల్లి గ్రామంలో ముఖ్య కూడలిలో బిఆర్ఎస్ 25వ రజోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు కెసిఆర్ ఎంతో నిరాహార దీక్ష చేసి వారి యొక్క ఆరోగ్యం క్షీణించి అంతవరకు దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని అన్నారు. రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత పది సంవత్సరాల కాలంలో ఎంతోమంది నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపారని. మరి రాబోయే స్థానిక ఎన్నికలు టిఆర్ఎస్ పార్టీ గెలుపు పొందుతుందని భారీ మెజార్టీ వస్తుందని . అసెంబ్లీ ఎన్నికలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభవ వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో వరంగల్ కు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్టమల్లయ్య.హుస్సేన్.శంభ.ఆంజనేయులు. రవీందర్ .శ్రీశైలం. శ్రీహరి. పరమేష్. ఏ శ్రీశైలం. లక్మన్.నిరంజన్ . సురేష్. రవి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లిన గులాబీ శ్రేణులు

## దత్తరం గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ గౌడ్

**అచ్చంపేట. ఏప్రిల్ 27 తెలంగాణ వీణ**

బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 వసంతాల సందర్భంగా నేడు ఆదివారం వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు లింగాల మండల పరిధిలోని దత్తరం గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెల్లారు బి అర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సురేష్ గౌడ్ నాయకత్వంలో. జిల్లా బిఆర్ఎస్ నాయకులు కేటి తిరుపతయ్య.పి ఎ సి ఎస్ చైర్మన్ జంబుల హన్మంతు రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు వరంగల్ సభకు భారీగా తరలి వెల్లారు ఉదయం ఏడు గంటలకే గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి సభకు బహిరంగ సభకు బస్ లో.వాహనాల్లో తరలి వెల్లారు సభకు వెళ్లిన వారిలో దత్తారం గ్రామ పార్టీ సీనియర్ నాయకులు భూపతి రావు మార్కం సుధాకర్. సహదేవ. వీరయ్య. మార్కం వెంకటయ్య. బర్ల మల్లయ్య. కే గణేష్. నూక సత్యనారాయణ. పెద్ద వీరయ్య. మార్కం నిరంజన్. కృష్ణయ్య .గ్రామస్తుల గ్రామ యువకులు ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేసి ఆనంతరం చలో వరంగల్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో బయలుదేరడం జరిగింది.

